TGTEL/25/A0977

# తొవ్వ

సామాన్యుని ఆవేదనకు అక్షర రూపమే నా తొవ్వకు స్ఫూర్తి

సంపుటి : 1 | సంచిక : 353 | బుధవారం 30-07-2025 | ఎడిటర్ : ముఖేష్ వీరంటి | పేజీలు: 2 | వెల : 5 రూ/.

## హైదరాబాద్‌లో ఎకరం రూ.104.74 కోట్లు!

**హైదరాబాద్, జులై 29:** హైదరాబాద్ శివారులో భూముల వేలానికి రేవంత్ సర్కార్ సన్నాహాలు చేస్తోంది. ద్వారా 66ఎకరాలు విక్రయానికి ప్రతిపాదనలను అధికారులు సిద్ధం చేశారు. రాయదుర్గంలో 4ప్లాట్లు, ఉస్మాన్‌సాగర్‌లో 46 ఎకరాలు, 13 ప్లాట్లు వేలం వేయాలని తెలంగాణ సర్కార్ నిర్ణయం తీసుకుంది. ఆగస్టు 8వ తేదీ వరకు టెండర్ దాఖలుకు గడువు ఇచ్చింది. అదే రోజు %ు+××జ%లో టెక్నికల్ ప్రజెంటేషన్‌తో ఆగస్టు 12న టెండర్ అవార్డ్ చేయనుంది. రాయదుర్గంలోని ప్లాట్‌కు మార్కెట్ ధర రూ.71.60కోట్లుగా నిర్ణయించింది. అలాగే రాయదుర్గంలో మొత్తం 7.67 ఎకరాల భూమి వేలం వేయనుంది. రాయదుర్గంలో ఎకరం భూమి ధర 104.74 కోట్లుగా TGIIC నిర్ధారించింది. గతంలో కోకాపేట భూముల వేలంతో కోట్లపేటగా మారింది. భూముల వేలంలో ఎకరం రూ.100.75 కోట్ల రికార్డు ధర పలికింది. 2022లో కోకాపేటలో జరిగిన భూముల వేలంలో అత్యధికంగా ఎకరం రూ.60.20 కోట్లకు దక్కించుకున్న రాజపుష్ప రియల్టీ సంస్థే.. 2023లో ఎకరం రూ.100 కోట్లు పెట్టి కొనుగోలు చేసేందుకు ముందుకొచ్చింది.

## నగరానికి రక్షణ కవచంగా.. హైడ్రా

**- అక్రమణదారుల గుండెల్లో నిలిచాం - కబ్జాదారులపై కఠినంగా వ్యవహరించాం**

**- హఫీజ్‌పేటలో 1,950 కోట్ల ప్రభుత్వ భూమికి విముక్తి - హైడ్రా కమిషనర్ రంగనాథ్**

**హైదరాబాద్:** హైడ్రా నగరానికి రక్షణగా నిలిచిందని, ఆక్రమణదారుల పట్ల బుల్డోజర్‌లా వ్యవహరించిందని కమిషనర్ రంగనాథ్ తెలిపారు. హైడ్రా ఏర్పడి ఏడాది అయిన సందర్భంగా చేపట్టిన కార్యక్రమాలు, తీసుకున్న చర్యల గురించి కమిషనర్ సోమవారం మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. కబ్జాచెరలో ఉన్న ప్రభుత్వ భూములను విడిపించామని, అనధికారిక నిర్మాణాలను కూల్చివేశామని, నాలాలు, రోడ్లకు విముక్తి కల్పించామని వివరించారు. శేర్‌లింగంపల్లి మండలం హఫీజ్‌పేటలో 39ఎకరాల ప్రభుత్వ భూమిని ఏపీ ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ కబ్జా చేసి విల్లాలు నిర్మిస్తే అక్రమ నిర్మాణాలను కూల్చి వేశామని పేర్కొన్నారు. ఆ భూమి విలువ రూ.1,950 కోట్లు ఉంటుందని తెలిపారు. శామీర్‌పేట మండలం దేవరాయాంజల్, కండ్లకోయలో న్యాయస్థాన సముదాయానికి ప్రభుత్వం కేటాయించిన భూమిని, రెండు గ్రామాలకు వెళ్లే రోడ్డును నర్సింహారెడ్డి అనే వ్యక్తి కబంధహస్తాల నుంచి విముక్తి చేసినట్లు తెలిపారు.

# బనకచర్ల ప్రాజెక్ట్ నిలిపేయాల్సిందే..

### మళ్లీ క్షేత్రస్థాయిలో ఉద్యమాలు చేద్దాం

**హైదరాబాద్ జులై 29**



ప్రజా సమస్యల పరిష్కారమే దిశగా రేవంత్ ప్రభుత్వంపై పోరాడాలని గులాబీ శ్రేణులకు బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పిలుపునిచ్చారు. గులాబీ నేతలతో ఎర్రవల్లి ఫాంహౌస్‌లో ఇవాళ(మంగళవారం, జులై 29) కేసీఆర్ సమావేశం అయ్యారు. ఈ మేరకు కేసీఆర్ ప్రకటన విడుదల చేశారు. రేవంత్ ప్రభుత్వం విఫలమైన నేపథ్యంలో రాష్ట్ర రైతాంగ సంక్షేమం, వ్యవసాయ సంక్షోభాన్ని నివారించడం కోసం రాజీలేని పోరాటాలు మరింత ఉధృతం చేయాలని దిశానిర్దేశం చేశారు. తెలంగాణ సాగునీటి రంగాన్ని ఆగం చేసే దిశగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్మించనున్న బనకచర్ల ప్రాజెక్ట్‌ను ఎట్టిపరిస్థితుల్లోనూ నిలువరించాల్సి ఒదేనని గులాబీ బాస్ ఆదేశించారు. అందుకు బీఆర్ఎస్ శ్రేణులను క్షేత్ర స్థాయిలో పోరాటాల కోసం కార్యోన్ముఖులను చేయాలని కేసీఆర్ మార్గనిర్దేశం చేశారు. రాష్ట్ర రైతాంగ సంక్షేమం కాపాడటం... వ్యవసాయ సంక్షోభాన్ని నివారించడంతో పాటు రాష్ట్ర ప్రభుత్వ పాలన వైఫల్యాలను ఎండగడుతూ తెలంగాణ ప్రజల ప్రయోజనాలను కాపాడేందుకు పార్టీ తరపున క్షేత్రస్థాయిలో చేపట్టాల్సిన కార్యాచరణ మీద ఎర్రవెల్లి నివాసంలో అధినేత కేసీఆర్ సుదీర్ఘ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రులు, పార్టీ సీనియర్ నేతలు తన్నీరు హరీష్‌రావు, జి. జగదీశ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో పార్టీ అధినేత కేసీఆర్ గులాబీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.

# జాతీయ భద్రతపై పరిహాసమా..

## విపక్షాలపై మోదీ ఫైర్..



న్యూఢిల్లీ: దేశ భద్రతపై రాజకీయాలు తగదని, స్వప్రయోజనాల కోసం తప్పుడు ఆరోపణలు చేసే నేతలు వార్తల్లో ప్రముఖంగా ఉండొచ్చేమో కానీ ప్రజల మనస్సులు గెలవలేరని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. యావద్దేశం కేంద్రానికి సపోర్ట్ చేస్తే 'సాహెబ్' వచ్చి తమ ప్రయత్నాలను సభలో పరిహాసం చేస్తున్నారని పరోక్షంగా కాంగ్రెస్ అగ్రనేత తీరుపై విమర్శలు గుప్పించారు మోదీ. ఆపరేషన్ సిందూర్ విషయంలో ప్రపంచ మద్దతు దొరికింది కానీ, కాంగ్రెస్ మద్దతు దొరకలేదని, తనను విమర్శించడమే ఆ పార్టీ పనిగా పెట్టుకుందని మండిపడ్డారు. స్వార్థ రాజకీయాల కోసం సైన్యాన్ని తక్కువ చేసి మాట్లాడారని విమర్శించారు. ఆపరేషన్ సిందూర్, పహల్గాం ఉగ్రదాడిపై లోక్‌సభలో చర్చ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రసంగించారు. ఈ సందర్భంగా విపక్షాల తీరుపై దేశమంతా నవ్వుకుంటోందని మోదీ విసుర్లు విసిరారు. పాకిస్థాన్‌ను కాంగ్రెస్ వెనకేసుకురావడం దురదృష్టకరమని ఆరోపించారు. పాక్‌కు పైలట్ అభినందన్ చిక్కినప్పుడు కూడా ఇలాగే మాట్లాడారని, కానీ ఆయన సురక్షితంగా భారత్ తెచ్చామని చెప్పారు. తాను ఎప్పుడూ ప్రజాపక్షమేనని, ప్రజల మనోభావాలు, వారు తనపై ఉంచిన నమ్మకాన్ని దృష్టిలో ఉంచుకుని భారత రక్షణ దళాలకు పూర్తి స్వేచ్ఛనిచ్చామని చెప్పారు. మన సాయుధ బలగాలు కేవలం 22 నిమిషాల్లోనే ఆపరేషన్ లో కీలకమైన దాడులు పూర్తి చేశాయని, 100 శాతం లక్ష్యాన్ని పూర్తి చేశామని మోదీ చెప్పడంతో అధికార సభ్యులు బల్లలు చరుస్తూ హర్షధ్వానాలు వ్యక్తం చేశారు. పహల్గాం దాడి తర్వాత భారత్ గట్టిగా స్పందిస్తుందని పాక్ ఆలోచన చేసిందని, ఆ పని తాము చేసి చూపించామని ప్రధాని చెప్పారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత మాస్టర్ మైండ్స్‌కు నిద్ర దూరమైందని చెప్పారు.

**అణు హెచ్చరికలకు బెదరలేదు**

పాక్ అణు హెచ్చరికలకు బెదరలేదని, అదంతా అబద్ధమని తాము నిరూపించామని మోదీ చెప్పారు. న్యూక్లియర్ బ్లాక్‌మెయిల్ కు భారత్ లొంగే ప్రసక్తే లేదన్నారు. పాక్‌కు ఏళ్ల తరబడి గుర్తుండే పాఠం భారత సైన్యం ఇచ్చిందని చెప్పారు. త్రివిధ దళాల సమన్వయానికి ఆపరేషన్ సిందూర్ నిదర్శనమని, మేడిన్ ఇండియా డ్రోన్లు, మిసైళ్లు పాక్‌ను చీల్చిచెండాడాయని అన్నారు. ఉగ్రవాద ప్రభుత్వాన్ని, ఉగ్రనేతలను తాము వేర్వేరుగా చూడమని చెప్పారు. పాక్ ఉగ్రవాదంపై తీసుకున్న చర్యలకు గానూ 193 దేశాల్లో కేవలం 3 దేశాలే పాక్‌ను సమర్థించాయని మోదీ వివరించారు. దాడి ఆపండని పాక్ గగ్గోలు పెట్టి వేడుకుందని, పాక్ డీజీఎంవో ఫోన్ చేసి వేడుకున్నారని తెలిపారు. పాక్ మళ్లీ దాడి చేసే సాహసం చేస్తే భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని, ఆపరేషన్ సిందూర్ కొనసాగుతుందని మోదీ హెచ్చరించారు.

**పాక్ ఎజెండా దిగుమతి**

పాక్ కోసం కాంగ్రెస్ దిగజారిపోతోందని మోదీ తన ప్రసంగంలో తప్పుపట్టారు. పాక్ ఎజెండాను కాంగ్రెస్ దిగుమతి చేసుకున్నట్టు ఉందన్నారు. కాంగ్రెస్, ఆ పార్టీ మిత్రపక్షాలు పాక్ అధికార ప్రతినిధులుగా మారాయన్నారు. సైన్యం విజయవంతంగా సర్జికల్ స్ట్రైక్స్ జరిపితే రుజువులు చూపించాలని అడుగుతోందని, అదేమంత పెద్ద విషయం కాదని అంటోందని మండిపడ్డారు. సాక్ష్యాలకేమీ కొదవలేదని, అంతా కళ్లముందే ఉందని మోదీ సుస్పష్టం చేశారు.

**నెహ్రూ అలా చేశారు**

దేశ భద్రతపై కాంగ్రెస్‌ది ఎప్పుడూ రాజీ ధోరణనేనని అన్నారు ప్రధాని మోదీ. తాము పాక్‌కు ఇచ్చిన 'మోస్ట్ ఫేవర్డ్ నేషన్'ను రద్దు చేశామని, అట్టారి మూసేశామని, సింధూ జలాల ఒప్పందాన్ని రద్దు చేశామని చెప్పారు. నదీ జలాల పరిష్కార బాధ్యతను నెహ్రూ వరల్డ్ బ్యాంకుకు అప్పగించారని.. నది మనది-నీళ్లు మనది-పెత్తనం మాత్రం వాళ్లదని ఆక్షేపణ తెలిపారు. 80 శాతం నీళ్లు పాక్‌కు అప్పగించారని చెబుతూ.. ఇదేం తెలివి ఇదేం దౌత్యనీతి అని ప్రధాని నిలదీశారు.

### పాత బస్తీ మెట్రో పనులకు

# గ్రీన్ సిగ్నల్

### సీఎం రేవంత్‌రెడ్డి కీలక ఆదేశాలు



హైదరాబాద్: పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ అధికారులతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మంగళవారం రాష్ట్ర సచివాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు కీలక అంశాలపై సీఎం రేవంత్‌రెడ్డి చర్చించారు. హైదరాబాద్ నగరాన్ని పర్యావరణహితంగా మార్చాలని దిశానిర్దేశం చేశారు. కోర్ సిటీలో ఉన్న కాలుష్యకారక పరిశ్రమలను ఓఆర్ఆర్ బయటకు తరలించాలని ఆదేశించారు. నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, అండర్ గ్రౌండ్ కేబులింగ్‌పై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ క్రమంలో అన్ని శాఖలు సమగ్ర డీపీఆర్‌లు తయారు చేయాలని మార్గనిర్దేశం చేశారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను నిషేధించాలని నిర్మాణ రంగ వ్యర్థాలను సిటీలో ఎక్కడపడితే అక్కడ డంప్ చేయకుండా చూడాలని.. ఉద్దేశపూర్వకంగా అలా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. హైదరాబాద్ నగర మంచినీటి సరఫరా.. సీవరేజీ బోర్డు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు సీఎం రేవంత్‌రెడ్డి. ఓఆర్ఆర్ పరిధిలోని వారసత్వ కట్టడాల సంరక్షణ, వాటిని పర్యాటక ప్రదేశాలుగా తీర్చిదిద్దేందుకుగానూ కులీకుతుబ్ షాహీ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ మార్గదర్శకాలను సవరించి దానిని మరింత బలోపేతం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి మార్గనిర్దేశం చేశారు. పాతబస్తీలో మెట్రో పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. మెట్రో ఇతర ఫేజ్‌ల అనుమతులు, తదితర విషయాల్లో ఏమాత్రం జాప్యం చేసిన సహించబోమని హుకుం జారీ చేశారు. కేంద్ర పట్టణాభివృద్ధి శాఖతో సమన్వయం చేసుకుంటూ త్వరగా పనులు పట్టాలెక్కేలా చూడాలని సూచించారు సీఎం రేవంత్‌రెడ్డి. ప్యారడైజ్ జంక్షన్ నుంచి శామీర్‌పేట ఓఆర్ఆర్ వరకు ఎలివేటేడ్ కారిడార్ పనులు వేగవంతం చేయాలని నిర్దేశించారు.


## సింగపూర్ దేశాధ్యక్షుడితో

# సీఎం చంద్రబాబు భేటీ

**సింగపూర్, జులై 29:** సింగపూర్ పర్యటనలో భాగంగా ఆ దేశాధ్యక్షుడు థర్మన్ షణ్ముగరత్నంతో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశం అయ్యారు. ఏపీలో సింగపూర్ పెట్టుబడులు, వ్యాపార అభివృద్ధి అవకాశాలపై ఈ భేటీలో వీరిద్దరూ విస్తృతంగా చర్చించారు. ఆంధ్రప్రదేశ్‌లో పరిశ్రమలు, ముఖ్యంగా డిజిటల్, గ్రీన్ ఎనర్జీ రంగాలకు ఉన్న అపారమైన అవకాశాలను సింగపూర్ అధ్యక్షుడికి వివరించారు చంద్రబాబు. రాష్ట్రంలో పెట్టుబడులకు గల సానుకూల వాతావరణం, నూతన పారిశ్రామిక విధానాలను తెలిపారు. ఏపీలో సింగపూర్ సంస్థలు పెట్టుబడులు పెట్టడం ద్వారా ఇరు ప్రాంతాలు లబ్ధి పొందుతాయని విశ్వాసం వ్యక్తం చేశారు. సింగపూర్ దేశాధ్యక్షుడు థర్మన్ షణ్ముగరత్నం ఏపీతో గత భాగస్వామ్యాన్ని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. భవిష్యత్తులో పరస్పర సహకారాన్ని అందించేందుకు ఆయన సానుకూలంగా స్పందించారు. ఈ భేటీ ద్వారా ఏపీ, సింగపూర్ మధ్య ఆర్థిక సంబంధాలు మరింత బలోపేతం అవుతాయని ఆశాభావం వ్యక్తమవుతోంది.

**పలు కంపెనీల సీఈవోలతో సీఎం భేటీ..**

ఆంధ్రప్రదేశ్‌లో డేటా సెంటర్ల ఏర్పాటుకు అనుకూలమైన వాతావరణం ఉందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ప్రత్యేకించి విశాఖపట్నంలో అందుకు అవసరమైన ఎకో సిస్టమ్ సైతం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సింగపూర్ పర్యటనలో భాగంగా మంగళవారం ఆ దేశ పారిశ్రామికవేత్తలు, ప్రముఖ కంపెనీల సీఈఓలు, ప్రతినిధులతో చంద్రబాబు రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. డేటా సెంటర్లు, ఐటీ కంపెనీల ఏర్పాటుకు విశాఖ అత్యుత్తమ ప్రదేశమని ఈ



సందర్భంగా వారికి వివరించారు. త్వరలో గూగుల్ డేటా సెంటర్ సైతం విశాఖపట్నం వేదికగా ఏర్పాటు కానుందని తెలిపారు.

## నియోజకవర్గ అభివృద్ధే మా మంత్రం..

# మా ప్రజలే మాకు అండ..



**నాయకులు కాదు పార్టీని కాపాడింది ప్రజలే .... ఎవరు వున్నా లేకున్నా ఐ డోంట్ కేర్**

**స్థానిక సంస్థల ఎన్నికలో మా సత్తా చాటుతాం గ్రామాలను అభివృద్ధి చేసి చూపిస్తాం**

**తొవ్వ ప్రతినిధితో టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి**

రాష్ట్రంలోనే ఓటమి ఎరుగని నేత ఎర్రబెల్లి దయాకర్ రావు ను ఓడించి అభివృద్దే తమ మంత్రం గా జపిస్తూ పాలకుర్తి ప్రజల మనోరథంపై చెరగని ముద్ర వేసి "ఒక ఓటు కు" ఇద్దరు నేతలు పనిచేస్తున్నామని చెబుతూ నాటి ఓరుగల్లు ధీర వనిత కాకతీయ ఏలిక రాణిరుద్రమా స్ఫూర్తి తో , నాడు దాయాదులు సామంతులను ఎదుర్కొని నిలుచున్న పాటొధృతిలా రాణి రుద్రమ ఆదర్శాలను నేడు పాలకుర్తి లో స్వ పక్షం విపక్షం అనే తేడా లేకుండా కొంతమంది చేస్తున్న కుట్రలు తిప్పికొడుతూ ఎవరితో బేషజాలు బీరాలు పోకుండా ధీరత్వం ప్రదరిస్తూ ముందుకు సాగుతు స్థానిక ఎన్నికల్లో తమ సత్తా చాటడానికి సిద్ధంగా ఉన్నామని "పాలకుర్తి పాటొధృతి "ఝాన్సీ రాజేందర్ రెడ్డి తొవ్వ ప్రతినిధికి తెలిపారు ,స్థానిక ఎన్నికల వేళా పాలకుర్తి లో జరుగుతున్న రాజకీయ కోణాలను ప్రశ్నిస్తూ తొవ్వ ప్రజల అక్షర మార్గం వేస్తూ ముందుకు సాగుతుంది

**తొవ్వ ప్రశ్న: పాలకుర్తి ప్రజలపై మమకారం ...**

మా అత్తగారి ఊరైన చర్లపాలెం అదేవిధంగా తొర్రూర్ డివిజన్ లో ముందునుంచే మా సేవ కార్యక్రమాలు సాగుతున్నాయని రాజకీయ ఆలోచన లేనపుడదే మేము ఈ ప్రాంతానికి కోట్ల రూపాయలు వెచ్చించి ప్రజల కనీస అవసర కోసం పాటు పడ్డాము ,గత ఎన్నికలో ప్రజల అండదండలతో ఆశీర్వాదం తో విజయం సాధించి ఒక ఓటు కి ఇద్దరం(యశస్వినిరెడ్డి,ఝాన్సీరెడ్డి) అభివృద్దే ప్రజలఅజెండాగా ముందుకు సాగుతున్నాము పాలకుర్తి ప్రజలు గత ఎన్నికలో మా పై చూపిన విశ్వాసం ఎప్పటికి మరచి పోలేమని ,ప్రజల ఉన్నతికి మా కుటుంభం ముందు నిలబడుతుంది .



**తొవ్వ ప్రశ్న: స్థానిక ఎన్నికలలో మీ పార్టీ ఏవిధంగా ముందుకు సాగుతుంది**

స్థానిక ఎన్నికలో తమ పార్టీ సత్త చాటడానికి సిద్ధంగా ఉందని గత బి ఆర్ ఎస్ 10 ఏండ్ల పాలనలో గ్రామాలకు కనీస రోడ్లు సైడ్ డ్రైనేజ్ లు మంచి నీటి వసతి లేకుండా పోయాయని గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలు అని ఉపన్యాసాలు దంచే నాయకుల 10 ఏండ్లలో ఎం చేశారో ప్రజలకే తెలుసు రాజకీయాల కోసం మా కుటుంబం రాలేదు ప్రజల కనీసం అవసరాలు మెరుగు పరచి వారి అభివృద్ధి కాంక్షించడం కోసమే వచ్చామని అదే ఎజెండాగా ముందుకు సాగుతున్నామని గ్రామాల అభివృద్దే రానున్న ఎన్నికల నినాదం గా ప్రజల మధ్యకు వెళ్తాము

**తొవ్వ ప్రశ్న: కాంగ్రెస్ పార్టీ వీడుతున్న నాయకుల పై మీ అభిప్రాయం**

కరుడుకట్టిన కాంగ్రెస్ వాదులు జెండా మోసి మా విజయం కోసం పనిచేసిన నాయకులు మా వెన్నంటి వున్నారని రాజకీయంలో నాయకులు పార్టీలు మారుతూనే వుంటారు కొంతమంది ప్రలోభలకు పార్టీలు వీడుతారు ఎవరు వున్నా లేకున్నా' ఐ డోంట్ కేర్ " 'పాలకుర్తి కాంగ్రెస్ లో కొంతమంది పైడ్ ఆర్టిస్టులతో డ్రామాలు చేస్తే ఎవరు భయపడరని, ముఖ్యంగా పార్టీ ని వదిలి వెళ్లినవారు వెళ్తూనే వుంటారు వచ్చే వారు వస్తూనే వుంటారు మేము నాయకుల కోసంఎదురుచూడామని కేవలం పాలకుర్తి ప్రజలే మా అజెండా అని వారి అభ్యున్నతే మా ప్రధాన ఎజెండా ఇక రాజకీయా పబ్బం గడపడం కోసం కొంతంనది నేతలు కుటుంబ కలహాలు ఉన్నాయని లేని పోనీ అపోహాలు గాసిప్ లను సృష్టిస్తూ విచిత్రమైన వాతావరణం సృష్టిస్తున్నారు వారి వేషాలకు మా కుటుంబ సభ్యులమంత సరదాగా నవ్వుకునే పరిస్థితి వుంది .. మా కుటుంభంలో ఎటువంటి అపోహాలు లేవని మరోసారి చెపుతున్న పాలకుర్తి అభివృద్దే నా ఏకైక లక్ష్యం .



# బీసీ బిల్లు సాధన కోసం

## - ఆగస్టు 4, 5, 6 తేదీల్లో 72 గంటల నిరాహారదీక్ష

## - మీడియా సమావేశంలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు,ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత




**తొవ్వ ,ప్రతినిధి ,జులై 29:**
రాష్ట్ర ప్రభుత్వం,కేంద్ర ప్రభుత్వంపై,ఒత్తిడి తెచ్చి బీసీ బిల్లు సాధించుకోవాలని . జాగృతి యూనిటెడ్ ఫ్రంట్ పోరాటం వల్లే రాష్ట్ర ప్రభుత్వం బిసి రిజర్వేషన్ ఆర్డినెన్స్ తెచ్చిందని , ఆర్డినెన్స్ అమలు కావాలంటే న్యాయ వ్యవస్థ ద్వారా ముందుకు వెళితేనే బిసి రిజర్వేషన్ సాకారం అవుతుందని తమిళనాడు ప్రభుత్వాన్ని ఆదర్శం గా తీసుకొని రిజర్వేషన్ అమలు చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి సలహా ఇచ్చారు , కాంగ్రెస్ పార్టీ కేవలం బీహార్ ఎన్నికల డ్రామా గా బిసి రిజర్వేషన్ బిల్ తెరపైకి తెచ్చిందని రిజర్వేషన్ బిల్ చిత్తశుద్ధి ఉంటే రాహుల్ గాంధీ కాంగ్రెస్ పార్టీ సీరియస్ గా పోరాడలేరా అని ప్రశ్నించారు .ఇక రాష్ట్ర ప్రభుత్వం బిసి రిజర్వేషన్ బిల్ పై ఏమాత్రం చిత్తశుద్ధి లేదని ఉంటే అఖిల పక్ష నాయకులను ఇన్ వైట్ చేసి ఢిల్లీకి తీసుకుపోవాలని అన్నారు వారు ఏ లా చేసిన తమకు సంబంధం లేదని తెలంగాణ బిసి ప్రజలకు జాగృతి ,యునైటెడ్ పూలె , అండగా వుండి ఉద్యమిస్తుందని అందులో భాగంగా ఆగస్టు 4, 5, 6 తేదీల్లో 72 గంటల నిరాహారదీక్ష కు పిలుపునిచ్చారు . ప్రభుత్వ అనుమతి కొరి నిరాహారదీక్ష చేస్తానన్నారు 2018 పంచాయతీ రాజ్ సవరణ చట్టాన్ని సవరణ చేస్తూ తెలంగాణ జాగృతి చేసిన డిమాండ్ తో రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ చేసిందని తమిళనాడులో గవర్నర్ జాప్యం చేస్తే కోర్టుకు వెళ్లి తీర్పు తెచ్చుకున్నారు రాష్ట్ర ప్రభుత్వం గవర్నర్ వద్ద పెండింగ్ అంశంపై కోర్టుకు ఎందుకు వెళ్లడం లేదని ప్రశ్నించారు కాంగ్రెస్,బీజేపీకి ఉన్న ఒప్పందంతోనే రేవంత్ రెడ్డి ప్రభుత్వం కోర్టుకు వెళ్లడం లేదు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలన్నా రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో కేసు వేయాలి గవర్నర్,రాష్ట్రపతి వద్ద ఉన్న పెండింగ్ బిల్లులపై తమిళనాడు ప్రభుత్వం సుప్రీంకోర్టుకు వెళ్తే మంచి తీర్పు వచ్చింది మేము వెళ్లి ధర్నా చేస్తాము ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు రావాలని పొన్నం ప్రభాకర్ అంటున్నారు ఇది ఏమైనా సత్రం భోజనమా...? రాష్ట్ర ప్రభుత్వం తరపున అఫీషియల్ గా అఖిలపక్షంను ఢిల్లీకి తీసుకువెళ్లాలి అఖిలపక్షం ఢిల్లీకి రావాలని ఎమ్మెల్యేలు,ఎమ్మెల్యేలు,అన్ని రాజకీయ పార్టీలకు లేఖలు రాయండిపొన్నం ప్రభాకర్ భాధ్యతారాహిత్యంగా మాట్లాడుతున్నారు కాంగ్రెస్ ప్రభుత్వం బీహార్ అసెంబ్లీ ఎన్నికల కోసం డ్రామా చేస్తోందికాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి ఉంటే కోర్టులో కేసు వేయాలని బీజేపీ బీసీ సీఎం,బీసీ పీఎం అని అంటున్నారుబీజేపీకి బీసీలపై చిత్తశుద్ధి లేదు బీజేపీ తప్పించుకుంటోంది రాష్ట్రం నుంచి ఇద్దరు కేంద్రమంత్రులు ఉన్నా శూన్యం ప్రభుత్వ అనుమతి కోరి నిరాహారదీక్ష చేస్తాం.. ఒకవేళ అనుమతి ఇవ్వకుంటే ఎక్కడ కూర్చుంటే అక్కడే నిరాహారదీక్ష కు దిగుతాం ఉమ్మడి రాష్ట్రంలో అంబెడ్కర్ విగ్రహ సాధన కోసం నేను 72 గంటలు దీక్ష చేశాను అప్పుడు కిరణ్ కుమార్ రెడ్డి ప్రభుత్వం దిగివచ్చిందని గుర్తు చేశారు , బిసి రిజర్వేషన్ బిల్ కోసం జాగృతి కొట్లాడుతుందని అన్నారు .

# భార్య వద్దు .ట్రాన్స్ జెండర్ ముద్దు

**జగిత్యాల లో విచిత్ర సంఘటన - తీవ్ర మనోవేదనతో భార్య ఆత్మహత్యాయత్నం**

**కుటుంబ సభ్యుల ఆరాతో.. విషయం వెలుగులోకి..**



తొవ్వ ప్రతినిధి ,జులై 29:
రోజు రోజుకు ప్రపంచం వింత పోకడలతో విస్తుపోయే ఘటనలతో వింత ప్రపంచంలోకి వెళుతుంది జగిత్యాలలో ఓ విచిత్ర ఘటన వెలుగుచూసింది. భార్య, ఇద్దరు పిల్లలు ఉన్న ఓ తండ్రి వాళ్లను వదిలేసి ఏకంగా ట్రాన్స్ జెండర్ తో సహజీవనం చేస్తున్నాడు. ఇందుకు సంబంధించిన వివరాలోకి వెళితే జగిత్యాల పట్ట ణానికి చెందిన బింగి రాజశేఖర్కు పెంబట్ల గ్రామానికి చెందిన యువతితో 2014లో వివాహమైంది. వీరికి ఇద్దరు కుమారులు ఉన్నారు. అయితే గత కొంతకాలంగా రాజశేఖర్, హైదరాబాద్కు చెందిన ట్రాన్స్ జెండర్ దీపు తో సహజీవనం ప్రారంభించాడు. ఈ విష యం తెలిసిన భార్య తీవ్ర మానసిక ఒత్తిడికి గురై ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. ఆమెను కుటుంబ సభ్యులు ఆస్పత్రికి తరలించగా ప్రస్తు తం చికిత్స పొందుతోంది. భార్య సూసైడ్ అటెంప్ట్ చేసినా రాజశేఖర్ ఇంటికి రాకపోవడంతో అత్తామామలు అతడి కోసం ఆరా తీయడంతో ఈ బండారం బయటపడింది. ఈ క్ర మంలోనే వారు ట్రాన్స్ జెండర్ దీపుతో కలిసి ఉన్న రాజశే ఖర్ ను రెడ్హ్యాండెడ్ గా పట్టుకుని పోలీసుల కు ఫిర్యాదు చేశారు ఈ నేపథ్యంలో చేశారు. పోలీసులు ఇద్దరిని అరెస్ట్ చేసి స్టేషన్ కు తరలించారు .

# చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు

**స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి -డబ్బుకు సారాకు మందుకు లొంగవద్దు**

**గ్రామాన్ని అభివృద్ధి చేసే నాయకుని ఎన్నుకోవాలి - మహబూబాబాద్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సర్వయ్య**



**తొవ్వా న్యూస్ ప్రతినిధి కురవి జూలై 29,**
స్థానిక సంస్థ ఎన్నికల్లో చట్ట వ్యతిరేక కార్యకలా పాలకు పాల్పడితే కఠిన చర్య లు తప్పవని మహబూబాబాద్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సర్వయ్య అన్నారు. కురవి పోలీస్ స్టేషన్ పరిధిలోని నేరడ గ్రామంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల గురించి ముందు జాగ్రత్త గ చర్యలు తీసుకు ంటూ ప్రజల్లో అవేర్నెస్ ప్రోగ్రాం ద్వారా చైతన్యం తీసుకొచ్చేం దుకు కృషి చేస్తున్నట్లు సి ఐ తెలిపారు. గ్రామాలలో ప్రధాన కూడలిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఆయన ప్రజలకు సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామాన్ని అభివృద్ధి చేసే నాయకుడిని ఎన్నుకోవాలని సారాకు, లిక్కర్కు, డబ్బుకు, లొంగకుండా స్వచ్ఛందంగా ఓటు వేసి మంచి నాయకుడిని ఎన్నుకోవాలని ఆయన ప్రజలకు సూచించారు. గ్రామాలలో ప్రశాంతత ముఖ్యమని ఎన్నికల్లో గొడవలు సృష్టించాలని చూస్తే ప్రజలు దరిదాపుల్లోకి వెళ్ళకుండా ఎవరి ఇళ్లల్లో వాళ్లే ఉండాలని పోలీసులకు 100 ద్వారా సమాచారం ఇస్తే క్షణాల్లో పోలీసులు మీ ముందు ఉంటారని అన్నారు. ప్రమాదం జరిగిన తర్వాత ప్రశాంతతకు చర్యలు తీసుకునే బదులు ముందుగానే ప్రమాదాలు జరగకుండా గొడవలు జరగకుండా చూసేందుకు పోలీసులు కృషి చేస్తున్నారని అందుకు ప్రజలు కూడా సహకరించాలని ఆయన తెలిపారు. పోలీసులు నిరంతరం ప్రజల కొరకు ప్రశాంతత కల్పించేందుకు పోలీసులు కర్తవ్యం నిర్వహిస్తుంటారని అందుకు ప్రజలు సహాయ సహకారాలు అందిస్తే ప్రశాంతంగా ప్రజలు ఉండేందుకు పోలీసులు కృషి చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఎస్సై కరుణాకర్. ఏఎస్ఐ జి వెంకన్న. సిబ్బంది. గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రామచంద్రరావు

# మానుకోట పర్యటను విజయవంతం చేయండి

**తొవ్వ,కేసముద్రం , జూలై 29:**
బిజెపి తెలంగాణా రాష్ట్ర నూతన అధ్యక్షుడుగాఎన్ రామచంద్రరావు ఎన్నికైన తరువాత మొదటిసారి మానుకోట జిల్లా కు విచ్చేయుచున్న సందర్భముగా కేసముద్రం మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు ఉప్పునూతల రమేష్ అధ్యక్షతన మంగళవారం సన్నాహక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా కేసముద్రం మండల ప్రభారి మాజీ జెడ్పిటిసి నాయిని ధర్మారెడ్డి మాట్లాడుతూ నేడు మానుకోట విఆర్ ఎన్ గార్డెన్ లో నిర్విహించే మానుకోట జిల్లా విస్తృత స్థాయి కార్యకర్తల సమవేశానికి కేసముద్రం మండలం నుండి బిజెపి కార్యకర్తలు , అభిమానులు ఎక్కువ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలిపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యుడు పొదిల నరసింహారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి బోగోజు నాగేశ్వరచారి, బోనగిరి ఉపేందర్ ,మండల నాయకులు గాంతి వెంకటరెడ్డి , సింగంశెట్టి మధుకర్,బోడ వెంకన్నలు పాల్గొన్నారు.



# వరంగల్ క్రాస్ రోడ్‌లో బీజేపీ జెండా ఆవిష్కరణ:



**ఖమ్మం (రూరల్) తొవ్వ ప్రతినిధి.జూలై 29:**
బీజేపీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలని రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రామ చంద్రరావు పిలుపునిచ్చారు .మంగళవారం ఖమ్మం రూరల్ మండలంలోని వరంగల్ క్రాస్ రోడ్ జంక్షన్‌లో బీజేపీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జాకెట్ మధు ఆధ్వర్యంలో ముఖ్య నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా రామచంద్రరావు మాట్లాడుతూ "బీజేపీ ప్రభుత్వ విధానాలు ప్రజలకు చేరేలా కార్యకర్తలు నిబద్ధతతో పని చేయాలి. రాష్ట్రంలో బీజేపీ బలోపేతం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి," అని పేర్కొన్నారు.అంతేగాక, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కోటేశ్వరరావు, నాయకులు శ్రీధర్ రెడ్డి, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అలిగిన మంత్రి

**ఆయన కోసం ఎంతసేపు ఆగాలి అంటూ**

**అలిగి వెళ్లిపోయిన కోమటిరెడ్డి.**

తొవ్వ ,ప్రతినిధి ,జులై 20:
నాగార్జున సాగర్ డ్యాం గేట్లు ఎత్తడానికి బేగంపేట్ ఎయిర్‌పోర్ట్ నుంచి హెలికాప్టర్‌లో సాగర్ వెళ్లాల్సిన మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి, జిల్లా ఇంచార్జ్ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ షెడ్యూల్ ప్రకారం ఉదయం 9 గంటలకే బేగంపేట ఎయిర్‌పోర్ట్‌కు చేరుకున్న మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్.. 10 గంటల వరకు రాని ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ తమను ఉదయం 9 గంటలకే ఎయిర్‌పోర్ట్‌కు రావాలని చెప్పి, ఉత్తమ్ 10 గంటల వరకు రాలేదని కోమటిరెడ్డి తీవ్ర ఆగ్రహం బేగంపేట ఎయిర్‌పోర్ట్ నుండి అలిగి వెళ్లిపోయిన మంత్రి కోమటిరెడ్డి మంత్రి కోమటిరెడ్డి లేకుండానే నాగార్జున సాగర్‌కు హెలికాప్టర్‌లో బయలుదేరిన మంత్రులు ఉత్తమ్, లక్ష్మణ్..

# సాయి ప్రవంతికి అక్షర కణిక పురస్కారం




**కామారెడ్డి,జులై 29**
కామారెడ్డి జిల్లా కు చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయురాలు సాయి ప్రవంతి జాదవ్ కు అక్షర కణిక పురస్కారం లభించింది. హైదరాబాద్ డి ఐఎమ్ సి డాన్స్ స్టూడియోలో కణిక సాహిత్య సామాజిక సేవ, విద్యారంగ వేదిక, కణిక ఆత్మీయ కలయిక సందర్భంగా సాహిత్య సేవలు అందిస్తున్నందుకు గాను, కణిక వ్యవస్థాపక అధ్యక్షురాలు కులకర్ణి రమాదేవి,ద్యాసం సేనాధిపతి, కణిక ప్రధాన కార్యదర్శి విజయ కుమారి, పొర్ల వేణుగోపాల్ చేతులు మీదుగా సాయి ప్రవంతి జాదవ్ ను అక్షర కణిక పురస్కారంతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కవయిత్రి సాయి ప్రవంతి మాట్లాడుతూ. తన సేవలను గుర్తించి అక్షర కణిక పురస్కారం ఇచ్చినందుకు చాలా సంతోషంగా ఉందని అన్నారు. మన తెలుగు భాషను కాపాడుకోవాల్సిన అవసరం మనందరి మీద ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కణిక సభ్యులు, సత్యనీలిమ, వరలక్ష్మి, సుధా కొలచన,గిరిజ రాణి, దేవులపల్లి రమేశ్, కృష్ణకుమారి, భరద్వారాజ్, కవులు కళాకారులు తదితరులు పాల్గొన్నారు

# శ్రీ వివేకవర్ధిని హైస్కూల్‌లో తెలుగు కవి సి.నారాయణ రెడ్డి జన్మదిన వేడుకలు



**తొవ్వ, కేసముద్రం , జూలై 29**
కసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ వివేకవర్ధిని హైస్కూల్ లో మంగళవారం తెలుగు కవి సి.నారాయణ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ సినారే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు అనంతరం యాకాంతం గౌడ్ మాట్లాడుతూ తెలుగు సాహిత్యంలో అనేక కవితలు, పాటలు, వ్యాసాలు రచించి తెలుగు భాషా సాహిత్య అభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు.సినారె రచించిన విశ్వంబర కావ్యానికి 1988లో జ్ఞానపీఠ పురస్కారం పొందాడన్నారు. 1970లో పద్మశ్రీ, 1992లో పద్మభూషణ్ అవార్డులు కూడా అందుకున్నాడన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలలో గ్రామ గ్రామాన బిజెపి జెండా ఎగరాలి




**తోవ్వ. ఇబ్రహీంపట్నం. జులై 29**

మంచాల మండలం కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షులు నూకం రాజు గారి ఆధ్వర్యంలో స్థానిక ఎన్నికల కార్యశాల జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోగిరెడ్డి లచ్చిరెడ్డి గారు మాట్లాడుతూ ప్రజలు కాంగ్రెస్ పార్టీని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నమ్మలేకపోతున్నారని ఇచ్చిన హామీలు నిలబెట్టుకోలేక రోజుకు ఒక మాట చెబుతూ ప్రజలకు మోసం చేస్తున్నారని బిఆర్ఎస్ ఆచూకీ లేకుండా పోయింది. రాబోయే స్థానిక ఎన్నికల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అందిస్తున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లి మంచాల మండలంలోని జడ్పిటిసి ఎంపీపీ గెలవడంతోపాటు ఎంపిటిసి మరియు సర్పంచులు ఎక్కువ స్థానాలు గెలవాలని అందరూ సమిష్టిగా కష్టపడి గడపగడప తిరిగి రాబోయే స్థానిక సంస్థలలో గెలిపే లక్ష్యంగా పనిచేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఇంజమూరి వెంకట్ రెడ్డి గారు , మాజీ వైస్ ఎంపీపీ దాన్నే భాషయ్య గారు , మాజీ మండల అధ్యక్షులు మారగోని శ్రీశైలం గారు, పాండాల జంగయ్య గారు జిల్లా కౌన్సిల్ మెంబర్ చీవురాల పాండు గారు PACS డైరెక్టర్ జనార్దన్ రెడ్డి గారు ,యార రాజు, యాట రమేష్,బిక్ష పతి, గౌర వెంకటేష్, మండల ప్రధాన కార్యదర్శులు జగదీశ్వర్ రెడ్డి గారు ,కారింగు రాజు గౌడ్ గారు, జిల్లా, మండల సీనియర్ నాయకులు నిట్టు పాండు,ఐలయ్య,పూర్ణ చంద్ వివిధ గ్రామల బూత్ అధ్యక్షులు పాల్గొనడం జరిగింది.

# పావల కోడికి బారాన మసాలా

**గిరిజనులకు ఆత్మ అభిమానం పంచిన కేసీఆర్ -బీసీ రిజర్వేషన్లపై ప్రభుత్వానికి క్లారిటీ లేదు,**

**కేంద్ర ప్రభుత్వం నుంచి ఎలా పొందాలో కూడా తెలవదు, - మాజీ మంత్రి సత్యవతి రాథోడ్,**

**తొవ్వా న్యూస్ ప్రతినిధి కురవి జూలై 29,**

రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేసే పనులన్నీ పావలా కోడికి బారన మసాలా లాగా ఉన్నాయని మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో టిఆర్ఎస్ పార్టీ సీనియర్ కార్యకర్త బాల నాగయ్య స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ పావలా కోడికి బారాన మసాలా లాగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఉందని ఆమె మండిపడ్డారు. గిరిజనులు ఆత్మాభిమానంతో ఉండేందుకు తల ఎత్తుకొని గిరిజనులు తిరిగేందుకు కేసిఆర్ ఎనలేని కృషి చేశారని ఆమె అన్నారు. గిరిజన తండాలను గ్రామపంచాయతీలుగా నెలకొల్పి గిరిజనులలో చైతన్య తీసుకువచ్చిన ఘనత కేసిఆర్కే దక్కిందని ఆమె అన్నారు. బీసీ రిజర్వేషన్లు 42% అని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారని ఆర్డినెన్స్ గవర్నర్కు కేంద్ర ప్రభుత్వానికి పంపించామని అన్నారని ఆమె తెలిపారు. అసలు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఎలా కల్పించాలో ఈ ప్రభుత్వానికి అర్థం కావటం లేదని తెలియటం లేదని ఏదో నోటికి వచ్చింది వాగుతున్నారని ఆమె ఎద్దేవా చేశారు. ఇప్పుడు ప్రజలతోపాటు ముఖ్య నాయకులకు నాయకులు మంత్రులు ఎమ్మెల్యేలు అందరూ ఢిల్లీ పోయి ధర్నా చేస్తామని అంటున్నారని ప్రజలనేమో రైల్లో ఎక్కించి నాయకులు మంత్రులు ఏమో విమానంలో వెళ్తారా అని ఆమె ప్రశ్నించారు. ముందుగా 42% బిసి రిజర్వేషన్ క్యాబినెట్లో ఆమోదం తీసుకొని గవర్నర్ పంపించి గవర్నర్ తోటి ఆమోదం తీసుకొని కేంద్ర ప్రభుత్వానికి పంపించాల్సి ఉండే అలా కాకుండా కేంద్రానికి పంపించి ఆ తర్వాత గవర్నర్కు పంపిస్తే ఎలా పాస్ అవుతుంది కాలయాపన కోసమే బీసీల్లో గందరగోళం సృష్టించడం కోసమే ఈ ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని ఆమె మండిపడ్డారు. బీసీ సంఘాలు బీసీ నాయకులు ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గమనించి మసులుకోవాలని రాబోయే రోజుల్లో టిఆర్ఎస్ గవర్నమెంట్ వస్తుందని కేసీఆర్ మళ్ళీ ముఖ్యమంత్రి అవుతే మన



అందరి కష్టాలు తీరుతాయని ఆమె అన్నారు. బీసీ రిజర్వేషన్లపై కొన్ని రాష్ట్రాల్లో కోర్టు కొట్టేసిందని అవి తెలిసి కూడా రేవంత్ రెడ్డి ప్రభుత్వం బీసీలకు పార్టీ టూ పర్సెంట్ రిజర్వేషన్ అని తెరమీదకు తీసుకొచ్చి తెలివి తక్కువ తనాన్ని ప్రదర్శిస్తున్నారని ఆమె అన్నారు. రేవంత్ రెడ్డి ఢిల్లీకి హైదరాబాదుకు తిరగడమే సరిపోతుందని కప్పం కట్టడానికి ఆయన ఢిల్లీ చుట్టూ ప్రదక్షిణలు తిరుగుతున్నారని అన్నారు. ప్రజల కోసం ప్రజా పనుల కోసం రాష్ట్ర అభివృద్ధి కోసం ఢిల్లీకి పోయి నిధులు తీసుకొచ్చిన పాపాన పోలేదని రాహుల్ గాంధీకి మూటలు మూసుకుపోయి ఇవ్వటమే సరిపోయిందని అన్నారు. బీసీలకు సంబంధించిన రిజర్వేషన్ పై ఏ ఒక్క రోజు కూడా కేంద్రంతో చర్చించలేదని అన్నారు. గ్రామాలలో పారిశుద్ధ్యం పడకేసిందని ప్రజలు అంటువ్యాధులకు గురై ఇబ్బందులు పడుతున్నారని గ్రామాలలో కనీసం సైడ్ కాలవల్లో బ్లీచింగ్ చల్లడానికి కూడా డబ్బులు లేకుండా ఉన్నాయని కార్యదర్శులు అంటున్నారని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జిల్లా నాయకులు ఐలు నరహరి. మాజీ సర్పంచ్ బోర్డ శ్రీనివాస్ నాయక్. అల్లూరి కిషోర్ వర్మ. నెహ్రూ నాయక్. బాధ నాగయ్య. తదితరులు పాల్గొన్నారు

## ఆగస్ట్ 1 న ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ

# (యూఎస్పీసీ) ధర్నాను విజయవంతం చేయండి

**ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ**



**తొవ్వ ,ప్రతినిధి ,జులై 27:**

ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారానికి ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో జరిగే మూడు దశల పోరాట కార్యక్రమంలో భాగంగా ఆగస్ట్ 1 న మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలని యూఎస్పిసి స్టీరింగ్ కమిటీ సభ్యులు షేక్ యాకూబ్, బలాష్టి రమేష్ , తునికి దేవేందర్ రాజు లు ఉపాధ్యాయులను కోరారు. మంగళవారం మహబూబాబాద్ లో ధర్నాకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరిస్తూ మాట్లాడుతూ ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలపై ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (%ఖూాజ%) ఆధ్వర్యంలో నిర్వహించే దశలవారీ పోరాటం విజయవంతం చేయాలని ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. ఆగస్టు 1న జిల్లా కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తామనీ అన్నారు. ఉపాధ్యాయుల ప్రమోషన్లు , బదిలీల షెడ్యూల్‌ను తక్షణమే విడుదల చేసి, ప్రక్రియను పూర్తి చేయాలని, అర్హత లేని డీఈఓ లను వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు, నూతన జిల్లాలకు డిఈఓ పోస్టులను, ప్రతి రెవెన్యూ డివిజన్‌కు డిప్యూటీ ఈఓ, నూతన మండలాలకు యంఈఓ పోస్టులను మంజూరు చేసి, ఉపాధ్యాయుల ఏకీకృత సర్వీసు రూల్స్‌ను రూపొందించి, ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు , ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ పూర్వ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మైస శ్రీనివాస్, యూఎస్ పీసీ జిల్లా, మండల నాయకులు పి మంజుల, జి సంజీవ, ఉపేందర్, భిక్షపతి, ఎస్ రామలింగారెడ్డి, కె రాజశేఖర్, నరసింహ స్వామి , కె వెంకటేశ్వర్లు, సురేష్, భీముడు, శ్రీనివాస్ , నాగరాజు , శ్రీనివాస్ , కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు..

# మృతురాలి కుటుంబాన్ని ఆదుకున్న కాంగ్రెస్ నాయకులు

**తొవ్వ, ప్రతినిధి, ఖానాపూర్, జూలై,29:**

మన అభిమాన నాయకులు నర్సంపేట శాసన సభ్యులు దొంతిమాధవరెడ్డిఆదేశానుసారం బుధరావు పేట గ్రామ పార్టీ అధ్యక్షుడు లింగిడి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో బుధరావు పేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు షేక్. చిన్న యాకుబ్ ,మహమ్మద్ తల్లి సైదాబి ఇటీవల మరణించాగా వారి దశ దిన కార్యక్రమానికి 50 కేజీల బియ్యం అందజేసి వారి కుటుంబ సభ్యులను పరమర్శించిన కాంగ్రెస్ నాయకులు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ మోడెం ఎల్లాగౌడ్, కిసాన్ సెల్ ఖానాపూర్ మండల్ అధ్యక్షుడు చెడిపాక ఉపేందర్, ఖానాపూర్ మండల్ ప్రధాన కార్యదర్శి షేక్. లాల్ సాహెబ్



,యువజన కాంగ్రెస్ మండల్ ప్రధాన కార్యదర్శి బొల్లం హరీష్,బుధరావు పేట కాంగ్రెస్ పార్టీ గౌరవ అధ్యక్షులు గుండు సాంబయ్య,బుధరావు పేట గ్రామ పార్టీ ఉపాధ్యక్షుడు షేక్. ఖాదర్ పాషా, ప్రధాన కార్యదర్శి నరగాని సమ్మయ్య, కోశాధికారి ఒరుగంటి శ్రీను,మాజీ వార్డ్ సభ్యులు చాంద్ పాషా,సీనియర్ నాయకులు పొడుపుగంటి మధుసూదన్ రావు, పసునూరి వెంకన్న(పులి), బత్తిని శ్రీను, గుండగాని జానయ్య, మాచర్ల చందు,జానిమియా జాన్ షరిఫ్, ఖాజా,యువజన కాంగ్రెస్ గ్రామ ఉపాధ్యక్షుడు షేక్. నజీర్, యూత్ నాయకులు, అదిల్ మల్సూర్,తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి సీనియర్ నాయకుడిని

# పరామర్శించిన రాథోడ్

**యోగక్షేమాలు అడిగి తెలుసుకున్న మాజీ మంత్రి,**

**ఏ అవసరం వచ్చినా ఫోన్ చేయండి, - మాజీ మంత్రి సత్యవతి రాథోడ్,**



**తొవ్వ న్యూస్ ప్రతినిధి, కురవి జూలై 29,**

మహబూబాద్ జిల్లా కురవి మండల కేంద్రానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు శ్రీరామ్ జగన్నాథం దంపతులను పరామర్శించి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నట్లు మాజీమంత్రి సత్యవతి రాథోడ్ తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని శ్రీరామ్ జగన్నాథం స్వగృహానికి వెళ్లి ఆప్యాయంగా జగన్నాథం దంపతులను పలకరించి వారి కుటుంబ సభ్యులను నవీన్ దంపతులను తల్లిదండ్రుల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఎప్పుడు ఏ అవసరం వచ్చినా నాకు ఫోన్ చేయండి నేను వెంటనే వస్తాను అని ఆమె భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ్ నవీన్ దంపతులు. జిల్లా సీనియర్ నాయకులు ఐలు నరహరి. అల్లూరి కిషోర్ వర్మ. మాజీ సర్పంచ్ బోడ శ్రీను. నెహ్రూ. బాదే నాగయ్య. తదితరులు ఉన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ నుండి బీజేపీ పార్టీలో చేరిక



**తొవ్వ , ప్రతినిధి, నర్సంపేట, జూలై,29:**

ఖానాపురం మండలం ధర్మారావుపేట గ్రామానికి చెందిన సబిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎర్రబెల్లి విజయ్ కుమార్,కుండే రమేష్ బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు రాధారపు అశోక్ అధ్యక్షతన భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా.గోగుల రాణా ప్రతాప్ రెడ్డిసమక్షంలో బీజేపీ పార్టీలో చేరారు. ఈసందర్భంగా రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ ...గ్రామాల అభివృద్ధి బీజేపీ పార్టీతోనే సాధ్యమని ప్రజలు బీజేపీ వైపు చూస్తున్నారని అన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ జల్లి మధు ,ప్రధాన కార్యదర్శి కలకోటి సహదేవ్ ,ఉపాధ్యక్షులు కోడింయల యాకస్వామి, బీజేవైఎంజిల్లా ఉపాధ్యక్షులు పల్లకొండ శ్రీను గారు, ఎస్టి మోర్చా జిల్లా నాయకులు బానోత్ రమేష్ గారు మరియు తదితరులు పాల్గొన్నారు.

## నాయక్ పోడు కాలని ప్రాథమిక పాఠశాలలో ఘనంగా వన మహోత్సవం

**ప్రధానోపాధ్యాయుడు బొమ్మెర. సతీష్.**

**తొవ్వ, ప్రతినిధి, చెన్నారావుపేట, జూలై,29:**



చెన్నారావుపేట మండలం పాపయ్యపేటలోని నాయక్ పోడు కాలనిలోని ప్రాథమిక పాఠశాలలో వన మహోత్సవం ను,పాఠశాల ప్రధానోపాధ్యాయుడు . బొమ్మెర సతీష్ ఆధ్వర్యంలోఘనంగా నిర్వహించడం జరిగింది .ప్రధానోపా ధ్యాయుడు సతీష్ మాట్లాడుతూ చెట్లను మనం కాపాడితే చెట్లు మనల్ని, మన భావితరాలను కాపాడుతాయి అని అదేవిధంగా పర్యావరణ పరిరక్షణ మానవాళి బాధ్యత కాబట్టి ప్రతిఒక్కరు చెట్లను నాటడమే కాకుండా,సంరక్షించే బాధ్యత కూడా తీసుకోవాలని పిలునివ్వడం జరిగింది.,ఈ కార్యక్రమంలోవిద్యార్థిని, విద్యార్థుల చేత వివిధ రకాల పండ్ల మొక్కలు, పూల మొక్కలు, వేప, టేకు మొదలగుమొక్కలునాటడంజరిగింది. చెట్లనుకాపాడుకోవడానికి వాటికి పిల్లలకు ఇష్టమైన పేర్లు పెట్టించి, ఎవరి చెట్టును వాళ్ళే కాపాడుకునేవిధంగా విద్యార్థులకు దిశా,నిర్దేశం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాలు జాటోత్ .పద్మ, అమ్మ ఆధర్యపాఠశాల పూర్వ చైర్మన్. ఇండ్ల. సమ్మయ్య,విద్యార్థిని, విద్యార్థులు, మరియు పాఠశాల సిసిహెచ్ వెంకటమ్మ.కవిత మొదలగు వారు పాల్గొన్నారు.

## శ్రీ నాగేంద్ర స్వామి, శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయ ద్వితీయ వార్షికోత్సవము

**యాదాద్రి జిల్లా :రామన్నపేట:**

**తోవ్వ ప్రతినిధి: జూలై 29**



రామన్నపేట మండల పరిధిలోని వెల్లంకి గ్రామంలో మంగళవారం శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి వారి ద్వితీయ వార్షిక కళ్యాణ మహోత్సవము లో గ్రామ మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ఆధ్యాత్మిక భావనతో భక్తి భావంతో వెల్లంకి గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ, ఈ యొక్క దేవాలయం నిర్మించి నిర్వహణ బాధ్యతలు చేస్తున్న తూడి మురళీధర్ ని అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవాలయ ధర్మకర్త శ్రీ తూడి మురళీధర్ దంపతులు, ఈడెం శ్రీనివాస్ దంపతులు, గంజి రంగయ్య దంపతులు పాల్గొన్నారు.

# కుండె చైతన్యకు మహాత్మా జ్యోతిబా పూలే నేషనల్ అవార్డు

**తోటి ఉపాధ్యాయులుగ్రామస్తులఅభినందనలు.**

**తొవ్వ, ప్రతినిధి, చెన్నారావుపేట, జూలై,29:** వరంగల్ జిల్లా చెన్నారావు పేట మండల కేంద్రానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయురాలు కుండె చైతన్యను మహాత్మా జ్యోతిబా పూలే నేషనల్ అవార్డుకు ఎంపిక చేసినట్లు స్ఫూర్తి సర్వీసెస్ సొసైటీ ఫౌండర్ చైర్మన్ లయన్ డాక్టర్ ఆకుల రమేష్ మంగళవారం తెలిపారు. చైతన్య ప్రస్తుతం మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండలం లక్ష్మీపురంలోని ఎంపీపీఎస్ లో ఉపాధ్యాయురాలిగా పనిచేస్తోంది. చైతన్య తను పనిచేసే పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచేలా చర్యలు తీసుకోవడం, ఐదో తరగతిలో గురుకులంలో సీట్లు వచ్చేలా విద్యార్థులకు



అత్యుత్తమ బోధన అందించడం, ప్రభుత్వ పాఠశాలల్లో కల్పించే సౌకర్యాల గురించి తల్లిదండ్రులకు అవగాహన కల్పించడంతోపాటు ఆమె చేస్తున్న సామాజిక సేవలను గుర్తిస్తూ చైతన్యకు మహాత్మా జ్యోతిబా పూలే నేషనల్ అవార్డు అందజేసినట్లు స్ఫూర్తి సర్వీసెస్ సొసైటీ ఫౌండర్ చైర్మన్ లయన్ డాక్టర్ ఆకుల రమేష్ తెలిపారు. కాగా ఆగస్టు 30న హైదరాబా ద్ లో జరిగే జరిగే సమావేశంలో చైతన్యకు అవార్డు ప్రదానం చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. చైతన్య జాతీయ స్థాయి అవార్డుకు ఎంపిక కావడంపై తోటి ఉపాధ్యాయులు, గ్రామస్తులు శుభాకాంక్షలు తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం

**- తెలంగాణ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీకే సాధ్యం - 10 సంవత్సరాలు పాలించిన వారు ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేకపోయారు**

**- వాళ్లకు సాధ్యం కాని పథకాలను సుసాధ్యం చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం - టిపిసిసి,ఓబిసి, వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల వీరన్న యాదవ్**

**తొవ్వ,కేసముద్రం, జూలై 29**

కేసముద్రం మున్సిపాలిటీ లోని కేసముద్రం విలేజ్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు కత్తెరసాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర టి పి సి సి, ఓ బి సి, వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల వీరన్న యాదవ్, పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు కత్తెరసాల శ్రీనివాస్ మాట్లాడుతూ, గత ప్రభుత్వ 10 సంవత్సరాల పాలనలో ఎంతో నమ్మకంతో నమ్మి ఓట్లు వేసి గెలిపించిన తెలంగాణ ప్రజలకు ఏ ఒక్క సంక్షేమ పథకం పూర్తిస్థాయిలో అందివ్వలేదని ఓట్లేసి గెలిపించిన ప్రజలకు మొండి చేయి చూపించి పార్టీ కండువా కప్పుకున్న వాళ్లకే సంక్షేమ పథకాలు చేరుకున్నాయని ధ్వజమెత్తారు.నిజమైన లబ్ధిదారులకు ఒరిగింది ఏమీ లేదని 10 సంవత్సరాల పాలనలో ప్రజలు నరకం చూశారని విసిగి వేసారి పది సంవత్సరాలు ఒక తుగ్లక్ పాలన చూశారని అన్నారు.ఈ ప్రభుత్వంలో పేదవారి మైన మాకు ఎలాంటి పథకాలు లబ్ధి పొందలేదని అందుకే ప్రజలు ఓటు అనే ఆయుధంతో ఫామ్ హౌస్ కె ప్రజలు పంపించారని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం గద్దె ఎక్కే ముందు ప్రజలకు ఎలాంటి మాయమాటలు చెప్పలేదని మోసపూరిత హామీలు ఇవ్వలేదని ఎలక్షన్ల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గారంటీలు ఒక్కొక్కటిగా అమలు నూటికి నూరు శాతం చేస్తూ అమలు పరుస్తూ నిజమైన లబ్ధిదారులకు న్యాయం చేస్తూ ప్రజల మన్ననలు పొందుతుంటే చూసి ఓర్వలేక పోతున్నారని దుయ్యబట్టారు. మహిళలు ఆర్టీసీ బస్సు ప్రయాణం ఉచితంగా చేస్తున్నారని, గృహజ్యోతి ఉచిత కరెంటు, ఆరోగ్యశ్రీ అమలు చేశారని, రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేశారని, ఇప్పటివరకు ఏ రాష్ట్రం అమలు చేయని విధంగా తెలంగాణ ముఖ్యమంత్రి యనుమల రేవంత్ రెడ్డి రైతులకు రెండు లక్షల వరకు రుణమాఫీ చేయడం జరిగిందని, గత ప్రభుత్వం 10 సంవత్సరాల పాలనలో ఏ ఒక్క పేదవానికి రేషన్ కార్డు ఇవ్వలేదని, ఈ చిన్నిల్లు మీకు ఎలా సరిపోతుందని గారడి మాటలు చెప్పి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తానని మాయ మాటలతో పది సంవత్సరాలు కాలం గడిపాడని, విమర్శించారు. గత ప్రభుత్వంలో ప్రజలు దొడ్డు బియ్యం తినలేక నాన్న అవస్థలు పడ్డారని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణలో ప్రతి పేదవాడు సన్నబియ్యంతో కడుపునిండా అన్నం తినాలని ఒక మంచి సంకల్పంతో దొడ్డు బియ్యాన్ని బంద్ చేసి సన్న బియ్యం పంపిణీ చేశారని ఇది మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కే సాధ్యం అవుతుందని అన్నారు.అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు మొదటి విడత తీసుకున్న లబ్ధిదారులు ఇల్లు నిర్మించుకుంటూ సంబరాలు చేసుకుంటున్నారని, అర్హులైన లబ్ధిదారులకు రేషన్ కార్డులు ఇస్తున్నారని, మహిళలకు వడ్డీ లేని రుణాలు ఇలా అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుంటే గిట్టని వాళ్ళు మాయ మాటలు చెప్పి మీ మనసు మార్చే ప్రయత్నాలు చేస్తారని ఇలాంటి వారి మాటలు నమ్మవద్దని, అభివృద్ధి సంక్షేమ పథకాలు ఒక్క కాంగ్రెస్ పార్టీకే సాధ్యం అని ప్రజలు గమనించాలని, అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల మొదటి విడతల పేరు లేదని నిరాశ పడవద్దని రెండో విడతలో అర్హులైన పేదవారికి ఇందిరమ్మ ఇల్లు తప్పక మంజూరు చేస్తారని, లిస్టులో పేరు రాలేదని నిరాశ చెందకూడదని అన్నారు.ఈ ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు కత్తెర సాల శ్రీనివాస్, గ్రామ వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్ల రవి, మండల బ్లాక్ కాంగ్రెస్ నాయకులు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కీర్తి సురేందర్, మండల ఓబిసి ప్రెసిడెంట్ చిట్ల సంపత్, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మాసాడి శ్రీనివాస్, ఎస్ టి సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ అజ్మీర రమేష్, బ్లాక్ కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులు బైరు వెంకన్న, గ్రామ యూత్ అధ్యక్షులు ఏన మల మహేందర్, గ్రామ సహాయ కార్యదర్శి బానోత్ కిషన్, యూత్ ఉపాధ్యక్షులు బోళ్ల అశోక్, యాదవ సంఘం అధ్యక్షులు బోళ్ల కటయ్య, సుంకర బోయిన నాగయ్య, లావుడియా వెంకన్న, పెండ్యాల లక్ష్మణ్, ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులు సుభాష్ రెడ్డి, గుండు లక్ష్మీనారాయణ, మేకల లచ్చమ్మ, ఉల్లి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఏలిపాటి యాకూబ్ రెడ్డి మహిళా కార్యకర్తలు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# అసమానతలు లేని సమాజ నిర్మాణమే కమ్యూనిస్టుల లక్ష్యం

**యాదాద్రి జిల్లా: వలిగొండ: తోవ్వ ప్రతినిధి: జూలై 29**

కాంగ్రెస్ ప్రభుత్వం 42 శాతం బీసీ బిల్లును అసెంబ్లీలో ప్రవే పెట్టడ%శీ%తో అందులో అన్ని రాజకీయ పార్టీల ఆమోదం తెలిపిన కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ అధికారంలో ఉన్న పార్లమెంట్లో దాని ప్రవేశ పెట్టకుండా ఆడుకుంటుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు ఆరోపించారు.మంగళవారం రోజున సిపిఐ యాదాద్రి భువనగిరి జిల్లా 4వ మహాసభ వలిగొండ మండల కేంద్రంలోని సాయి గణేష్ ఫంక్షన్ హాల్ లో జరిగింది. మహాసభ సందర్భంగా ఏర్పాటు చేసిన సిపిఐ జెండాను సిపిఐ జాతీయ సమితి సభ్యులు, మాజీ ఎమ్మెల్యే, పల్లా వెంకట్ రెడ్డి ఆవిష్కరించారు. మహాసభ ప్రారంభ ఉపన్యాసంలో సాంబశివ రావు మాట్లాడుతూ ప్రపంచంలో అత్యంత శ్రమజీవులు, కార్మికులు కలిగిన పెద్ద పార్టీ కమ్యూనిస్టు అని ప్రపంచంలో ఏ దేశంలోనైనా కమ్యూనిస్టులు ఉంటున్నారని గుర్తు చేశారు. కాంగ్రెస్, బిజెపి లాంటి ఇతర బూర్జువా పార్టీలు వారి ప్రాంతాలకు పరిమిత మైతారని అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాలుగా పూర్తి చేసుకుందని, పేదల పక్షాన నిలబడేది ఎర్ర జెండా పార్టీ అని ఆయన కొనియాడారు. ఆపరేషన్ కగార్ పేరుతో మావోయిస్టులను అమిత్ షా 2026 మార్చి వరకు అంతం చేస్తామని చెప్పడం దుర్మార్గం అన్నారు. మావోయిస్టులు అంటే ఎవరో కాదని,వారు మనవాళ్లేనని ఆపరేషన్ కగార్ పేరు తో చంపడం అటవీక న్యాయమా అని ప్రశ్నించారు. దేశంలో మావోయిస్టులను చంపుతుంటే ప్రశ్నించింది సిపిఐ మాత్రమేనని. అన్ని రాజకీయ పార్టీలను ఏకం చేసి కగార్ ఆపరేషన్ ఆపాలని నిలదీసిందన్నారు. దేశంలో దోపిడీ చేసేవారు చట్టసభలలో ఉంటే ప్రజల కోసం పనిచేసేవారు అడవులలో, రోడ్లమీద ప్రజల మధ్య ఉంటే పాలకులు వీరిపై అక్రమంగా పెట్టిన కేసులతో, నిర్బంధంతో జైల్లో ఉన్నారని వీరిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజల పైన ఉందన్నారు. భారతదేశంలో ఎప్పుడో ఒకప్పుడు కమ్యూనిస్టుల రాజ్యం వస్తుందన్నారు. వివిధ కారణాల వల్ల విడిపోయిన కమ్యూనిస్టులంతా బేషజాలాలు వదిలేసి ఒక తాటిపై వస్తే దోపిడి వర్గాల రాజ్యాన్ని కూల్చవచ్చు అన్నారు. గత పదేళ్ల రాష్ట్రంలో నియంతృత పోకడ అవలంబించిన కేసీఆర్ ను గద్దె ఎక్కనివ్వకుండా ఓడించడంలో సిపిఐ ప్రధాన భూమిక పోషించిందన్నారు. ఆగస్టు మాసంలో స్థానిక సంస్థల ఎన్నికలు రాబోతున్నాయని ఈ ఎన్నికలలో కమ్యూనిస్టు అభ్యర్థులు అధిక స్థానంలో గెలుపొందాలని ప్రస్తుతం నడుస్తున్న పొత్తు ధర్మాన్ని పాటించడంతోపాటు స్థానికంగా ఉన్న రాజకీయ పరిణామాలను పరిగణలోకి తీసుకొని ఎన్నికలకు వెళ్లాలని సూచించారు. మునుగోడు ఉప ఎన్నికల్లో సిపిఐ బాలాన్ని చూపించడం జరిగిందని తెలంగాణ రాష్ట్రంలో బిజెపిని అడుగుపెట్టనివ్వకుండా ఉప ఎన్నికల్లో బిజెపి ఓడించడం జరిగిందన్నారు. ఎన్నికల పొత్తులో భాగంగా రాష్ట్రంలో కాంగ్రెస్ కి మద్దతు ఇచ్చినప్పటికీ జిల్లాలో ఉన్న ప్రధానమైన సమస్యలపై పోరాడవలసిన అవసరం కమ్యూనిస్టులకు ఉందన్నారు. ఉమ్మడి జిల్లాలో సిపిఐ అనేక సమస్యలపై రాజీ లేని పోరాటాలు నిర్వహించిన చరిత్ర ఉందని, నాడు నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నడిపిన మహోత్తరమైన




చరిత్ర జిల్లాకే దక్కిందన్నారు. జిల్లాలో పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టులను ప్రభుత్వం పూర్తి చేయకుంటే జిల్లాలో దిగ్బంధం చేసేందుకు పార్టీ కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. డిసెంబర్ 26న ఖమ్మం జిల్లాలో జరిగే సిపిఐ 100 వసంతాల జాతీయ స్థాయి ముగింపు బహిరంగ సభకు దేశం నలుమూల నుండి లక్షలాదిమంది తరలివస్తున్నారని అన్నారు.సిపిఐ జాతీయ సమితి సభ్యులు మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో మతోన్మాదం రోజురోజుకు పేట్రేగిపోతుందని అధికారం ఓట్ల కోసం బిజెపి మతోన్మాద ఎజెండా ఎంచుకొని ప్రజలకు మధ్య చిచ్చు పెట్టదు అధికారాలను కోసం పాకులాడుతుందని దేశ యువత ప్రజాస్వామ్యవాదులు ఆలోచించి బిజెపి చేసే కుట్రలను తిప్పి కొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తూ దోపిడిదారులకు బడా బాబులకు ప్రభుత్వ రంగ సంస్థలను రారా దత్తం చేస్తున్న దాని ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లను కార్మిక హక్కులను కాలరాస్తుందని ఆయన అన్నారు దేశంలో కమ్యూనిస్టులకు మంచి రోజులు రాబోతున్నాయని రాబోవు రోజుల్లో కమ్యూనిస్టు పార్టీకి పూర్వ వైభవం రాబోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. దేశంలో పెట్టుబడిదారులు కార్మికుల శ్రమను దోపిడి చేస్తున్నా రని. అసమానతలు లేని సమాజం నిర్మించడమే కమ్యూనిస్టుల లక్ష్యమని, కమ్యూనిజానికి అంతం లేదని, మానవ సమాజం ఉన్నంతవరకు కమ్యూనిజం ఉంటుందన్నారు.సిపిఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు మాట్లాడుతూ గత కేసిఆర్ ప్రభుత్వంలో బునాదిగాని కాలువకు పూర్తి చేయక పోవడంతో ఈ ప్రాంత రైతులకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆయన ఆరోపించారు. చౌటుప్పల్ లాంటి ప్రాంతం కాలుష్యంతో ప్రజలు అనారోగ్యాలకు గురై ఇబ్బందులు పడుతున్నారని ఈ ఫార్మా కంపెనీలను రాకుండా అడ్డుకోవాలన్నారు. అదేవిధంగా జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం మహాసభలో భవిష్యత్ కార్యాచరణ ప్రకటించబోతున్నామని స్పష్టం చేశారు. ఈ మహాసభకు బోడ సుదర్శన్, బండి జంగమ్మ, చేడే చంద్రయ్య,అధ్యక్ష వర్గం వహించగా మాసభలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శులు యానాల దామోదర్ రెడ్డి, బోలోగాని సత్యనారాయణ కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ, కొల్లూరి రాజయ్య, ఎండీ ఇమ్రాన్, బచ్చనగోని గాలయ్య, ఉప్పల ముత్యాలు, చెక్క వెంకటేష్, కుసుమని హరిచంద్ర, ఏశాల అశోక్, ప్రజా నాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు కురిమిద్ద శ్రీనివాస్, చేనేత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి పాశికంటి లక్ష్మీ నరసయ్య, స్వాతంత్ర సమరయోధులు బత్తిని యాదగిరి, వలిగొండ మండల కార్యదర్శి సలిగంజి వీరస్వామి, సహాయ కార్యదర్శి ఎల్లంకి మహేష్, సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఎలగందుల అంజయ్య, పోలేపాక యాదయ్య, నాయకులు పులిపలుపుల మల్లేష్, పట్టణ కార్యదర్శి సల్వార్థి రవీందర్, బాలగోని సత్యనారాయణ, అంబటి అంజయ్య, కోయగూర రా%శీ% మల్లు, సుద్దాల సాయికుమార్, బోడిగే సుదర్శన్, బోడ సునీత, మారోజు నరసింహ చారి, నార్కట్ పల్లి మచ్చగిరి, ఆంజనేయులు, బంధయ్య, యాస జనార్దన్ రెడ్డి, సలిగంజి కృష్ణ కుమార్, కట్ల యాదగిరి, చొప్పరి వెంకటేశం పాల్గొన్నారు.

## మునిపంపుల హై స్కూల్‌కు
# ఐరన్ గ్యాస్ స్టవ్ ప్రదానం



**యాదాద్రి జిల్లా: రామన్నపేట: తోవ్వ ప్రతినిధి :జులై 29**

రామన్నపేట మండలంలోని మునిపంపుల ఉన్నత పాఠశాలకు మంగళ వారం సేవాభారతి స్వచ్ఛంద సేవా సంస్థ ఆద్వర్యంలో సంస్థ పోషకులు మన్నె పద్మారెడ్డి 2 - బర్నర్ ఐరన్ గ్యాస్ స్టవ్ ప్రదానం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రదానోపాధ్యాయులు దొడ్డి స్వామి మాట్లాడుతూ పద్మారెడ్డి వంటి దాతలు పాఠశాల అభివృద్ధిలో భాగస్వాములవుతూ, వంట చేయడంలో ఎదురవుతున్న ఇబ్బందులు గమనించి కోరగానే గ్యాస్ పొయ్యి అందించడం అభినందనీయం అన్నారు. ఈ సందర్భంగా మన్నె పద్మారెడ్డి ని పాఠశాల తరపున సన్మానించారు.ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు మాజీ సర్పంచ్ కట్టా యాదయ్య, మిర్యాల శ్యాంసుందర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బెస్ట్ యోగా టీచర్ సైదులుకి సన్మానం




**యాదాద్రి జిల్లా: రామన్నపేట: తోవ్వ ప్రతినిధి: జూలై 29**

తెలంగాణ యోగ టీచర్ కో ఆర్డినేషన్ కమిటీ (టి వై టి టి సి) నుండి రామన్నపేట మండలం పరిధికి చెందిన రామన్నపేట కుమ్మరి సంఘం కన్వీనర్ బొడ్డుపల్లి సైదులు కి తెలంగాణ రాష్ట్ర కుమ్మరి సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా కన్వీనర్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ శాలివాహన కుమ్మరి సంఘానికి చెందిన బొడ్డుపల్లి సైదులుకు తెలంగాణ యోగ టీచర్ కోఆర్డినేషన్ కమిటీ నుండి బెస్ట్ యోగా టీచర్ అవార్డు అందుకున ్నందుకు అతని అభినందిస్తూ ఇంకా మరెన్నో అవార్డులు తీసుకోవాలి అని తన భుజం తట్టి ప్రోత్సహించారు. తదనంతరం బొడ్డుపల్లి సైదులుకు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కో కన్వీనర్ ఓరుగంటి గోపాల్ గారు, జిల్లా కార్యవర్గం గుమ్మడిల్లి భాస్కర్, తాడూరు ఆంజనేయులు డిసిఎం, బలరాం, తాడూరి సత్యనారాయణ, చిలువేరు తిరుమలేష్, చిట్టిమల్ల రవికుమార్ పాల్గొన్నారు.

## భూములు కోల్పోతున్న రైతులకు
# నష్టపరిహారం 30 లక్షలు చెల్లించాలి

**బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎదళ్ల యాదవ రెడ్డి**

**బాధిత రైతులతో కలిసి తహసిల్దార్ కు వినతిపత్రం అందజేత**



**తొవ్వ, నెల్లికుదురు, జూలై 29**

జాతీయ రహదారి నిర్మాణంలో మండలంలో భూములు కోల్పోతున్న రైతాంగానికి ఎకరాకు 30 లక్షలు చెల్లించి బాధిత రైతులను ఆదుకోవాలని మహబూబాబాద్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎదల్ల యాదవ రెడ్డి ప్రభుత్వాన్నికోరారు. మంగళవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ చందా నరేష్ కు బాధిత రైతులతో కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా రైతులతో కలిసి ఆయన మాట్లాడుతూ మండలంలోని పలు గ్రామాల మీదుగా నిర్మాణం చేస్తున్న నేషనల్ హైవే 930 పి, ఓ ఆర్ ఆర్ గౌరెల్లి నుంచి భద్రాచలం వరకు చేపడుతున్న జాతీయ రహదారి నిర్మాణంలో లక్షల వ్యయంతో నిర్మాణం చేసుకున్న గృహాలతో పాటుసాగు భూములు కోల్పోతున్నామని నష్టపరిహారాన్ని ప్రస్తుత ధరలకు అనుగుణంగా అందించకుండా చాలా తక్కువగా చెల్లింపులు చేస్తామనడం సరైంది కాదన్నారు. భూములు గృహాలు కోల్పోయి రోడ్డున పడుతున్న రైతులను ఆదుకోవలసిన ప్రభుత్వం కాంట్రాక్టర్లకు కొమ్ముకాస్తుందన్నారు. నష్టపరిహారాన్ని అందించే క్రమంలో రైతులతో సమావేశం ఏర్పాటు చేయకుండానే ధర నిర్ణయించడం కేంద్ర ప్రభుత్వం రైతుల పట్ల అనుసరిస్తున్న విధానం తెలుస్తోందన్నారు. అధికారులు బాధిత రైతులతో సమావేశం ఏర్పాటు చేసి ప్రస్తుత ధరకు అనుగుణంగా నష్టపరిహారం అందించాలని లేనట్లయితే ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బాధిత రైతులు లేగల సోమిరెడ్డి, జయపాల్ రెడ్డి వేముల వెంకట్ రెడ్డి ఏదళ్ల శ్రీనివాసరెడ్డి, శ్రీకాంత్ రెడ్డి ఆకుల కొమురయ్య ఎల్లయ్య గుండెబోయిన అశోక్ జంపయ్య పూల్ నాయక్ తదితరులున్నారు.

# బయ్యారం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ

**సీజనల్ వ్యాధుల ప్రత్యేక అధికారి -డాక్టర్ వాసం వెంకటేశ్వర్ రెడ్డి**

**-సీజనల్ వ్యాధులు రాకుండా ప్రజలకు అవగాహన కల్పించాలి.**

**-క్షేత్రస్థాయిలో గ్రామాల్లో వైద్య క్యాంపులు నిర్వహించాలి.**

**-నిత్యం వైద్యులు ప్రజలకు అందుబాటులో ఉండాలి.**

**-సరిపడా మందుల నిల్వలు ఉండేలా చూసుకోవాలి.**



**బయ్యారం,తోవ్వ,జులై 29.**

తెలంగాణా ముఖ్య మంత్రి ఆదేశాల మేరకు సీజనల్ వ్యాధుల నియంత్రణ,పర్యవేక్షణ ప్రత్యేక అధికారిగా ఉమ్మడి వరంగల్ జిల్లాలకు నియమాకం అయిన తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ, ప్రాజెక్ట్ డైరెక్టర్ వాసం వెంకటేశ్వర్ రెడ్డి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని సీజనల్ వ్యాధుల నియంత్రణ పర్యవేక్షణ ప్రత్యేక అధికారి ఉమ్మడి వరంగల్ జిల్లాలకు తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ, ప్రాజెక్టు డైరెక్టర్ వాసం వెంకటేశ్వర్ రెడ్డి తెలిపారు.రాష్ట్రంలో సీజనల్ వ్యాధులను నియంత్రించడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి, ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు, సెక్రటరీ లు ప్రత్యేక అధికారులను నియమించిన సందర్భంగా.. మంగళవారం ప్రత్యేక అధికారి బయ్యారం పి.హెచ్.సి కేంద్రాన్ని అధికారులతో కలిసి సందర్శించారు.ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి పి.హెచ్.సి లో అందుతున్న వైద్యాన్ని, వివిధ విభాగల సేవలను ప్రత్యేక అధికారికి తెలిపారు. బయ్యారం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని జఫ్ఫాబాద్ గ్రామాన్ని సందర్శించి అక్కడ డెంగ్యూ వచ్చిన వారి గృహాలను సందర్శించి వారికి ఏ విధమైన చికిత్స అందించినారు తెలుసుకొని సంతృప్తి వ్యక్తం చేశారు. తదుపరి బయ్యారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి మందుల సరఫరా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అడ్మిట్ అయిన పేషెంట్లను విచారించి చికిత్స ఏ విధంగా అందిస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. తదుపరి ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ మహబూబాబాద్ ను సందర్శించి ఫీవర్ వార్డును, ఫార్మసి స్టోర్ ల్యాబ్ సంపూర్ణ సురక్ష కేంద్రం అయినా ఐ సి టి సి సెంటర్ ను సందర్శించి అక్కడ నెలవారీగా ఎన్ని పాజిటివ్ కేసులు రావడం జరుగుతుందో తెలుసుకొని వారు మ్యానువల్ గా గాని కంప్యూటర్ లో గాని రికార్డ్ చేస్తున్నారో లేదో అని పరిశీలించారు. హాస్పిటల్ కు అధికంగా పేషెంట్ లు వస్తున్నందున సిబ్బందిహాస్పిటల్ పరిసర ప్రాంతాలను నిత్యం పరిశుభ్రంగా ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.అనంతరం జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లా వైద్యాధికారి, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్, ప్రోగ్రాం అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి, ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ప్రాజెక్ట్ డైరెక్టర్ వాసం వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తం గా ఉండటమే కాకుండా అవగాహన కలిగి ఉండటం కూడా ప్రాధాన్యం అన్నారు. బయ్యారం పి.హెచ్.సి కేంద్రంలో వైద్య సేవలు అందుతున్న తీరు బాగుందని...ఆస్పత్రి అంతా శానిటేషన్ నిర్వహణ చక్కగా ఉందన్నారు. నీరు శుభ్రంగా ఉంటే ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ఎక్కువ శాతం అరికట్టవచ్చని..బహిరంగ ప్రదేశాల్లో చెత్త, చెదారం లాంటిది ఉన్నైట్లైతే వెంటనే చర్యలు తీసుకోవాలని,క్రమం తప్పకుండా శానిటైజేషన్ చేయాలని అధికారులకు సూచించారు వైద్య, మున్సిపల్, పంచాయతీ శాఖ తదితర శాఖల అధికారులు సమన్వయంగా ఉండాలన్నారు. ప్రతీ గ్రామం లో సజావుగా శానిటేషన్ జరగాలని ప్రజలందరికి వ్యక్తిగత శుభ్రత పైన అవగాహన కల్పించి వైరస్ బారిన పడకుండా చూడాలన్నారు. వైద్యులు 24 గంటలు అందుబాటులో ఉండాలని... మందుల నిల్వలు సరిపడా పెట్టుకోవాలని.. పాటశాలలు, సంక్షేమ హాస్టళ్ళలోని విద్యార్థులకు ఫీవర్ సర్వే చేసి అవసరమైన వారికి టెస్టులు చేయాలని అన్నారు. పారిశుధ్యం విషయంలో అధికారులు క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలన్నారు ఎక్కడ నీరు నిల్వ ఉండకుండా చూడాలని దోమల వ్యాప్తి ని అరికట్టాలన్నారు సీజనల్ వ్యాధులను అరికట్టడం లో భాగంగా ప్రతీ గ్రామం లో ప్రజలకు పరిసరాలు అలాగే వ్యక్తి గత శుభ్రత ప్రాధాన్యత పైన అవగాహన కల్పించాలన్నారు. మెడికల్ క్యాంపులు నిర్వహించాలని, ర్యాపిడ్ టెస్టులు నిర్వహించాలని అన్నారు. గ్రామాలలో నీరు నిల్వ పారిశుధ్య నిర్వహణ సమర్థవంతంగా నిర్వహించాలని అన్నారు. పట్టణ ప్రాంతాలలో వృధా నీరు అరికట్టాలని, నీరు నిల్వ ప్రాంతాలలో బ్లీచింగ్ చేపించాలని అన్నారు. సీజనల్ వ్యాదులపై ప్రత్యేక దృష్టి పెట్టి జిల్లా ను సంపూర్ణ ఆరోగ్య జిల్లాగా నిలిచే విధంగా అధికారులు పనిచేయాలన్నారు.అనంతరం కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధులను అరికట్టెందుకు క్షేత్ర స్థాయి నుండి వివిధ శాఖల అధికారులు పని చేస్తున్నారన్నారు తప్పనిసరిగా ప్రతీ ఇంట్లో ఫీవర్ సర్వే నిర్వహించాలని ఆదేశించామన్నారు. స్పెషల్ ఆఫీసర్స్ ని నియమించి పర్యవేక్షణ చేపిస్తున్నామన్నారు మున్సిపల్, పంచాయతీ,వైద్య ఆరోగ్య శాఖల అధికారులతో ఎప్పటికప్పుడు రివ్యూ లు చేయడమే కాకుండా నిరంతరం సీజనల్ వ్యాధులు ప్రబలకుండ క్షేత్ర స్థాయి సందర్శనలు చేసేలా తగు ఆదేశాలు జారీ చేశామన్నారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల వ్యాప్తిని నియంత్రించేందుకు గ్రామాలలో రెగ్యులర్గా ఫాగింగ్ నిర్వహిస్తున్నట్లు, గ్రామాలలో పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టామన్నారు దోమల వ్యాప్తిని నివారించేందుకు,మురికి గుంటల్లో ఆయిల్స్ బాల్స్ వేస్తూ గ్రామాల్లోని మంచినీటి ట్యాంకులను ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తున్నారన్నారు.వర్షాకాలం దృష్ట్యా సీజనల్ వ్యాదులపై ప్రత్యేక కార్యచరణతో అధికారులు పనిచేస్తున్నారని అదేవిధంగా వర్షాకాలం అనంతరం వచ్చే వ్యాదులపై కూడా అధికారులు దృష్టి పెట్టి పనిచేయాలని అన్నారు.ఈ సమావేశంలో డిప్యూటీ డైరెక్టర్ నాగరాజు, జిల్లా వైద్యాధికారి డా.రమేష్ రాథోడ్, డి.పి.ఓ హరిప్రసాద్, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ శ్రీనివాస రావు, మహబూబాబాద్ మునిసిపల్ కమిషనర్ రాజేశ్వర్, ప్రోగ్రాం అధికారులు, డిప్యూటీ మాస్ మీడియా అధికారి ప్రసాద్, హెల్త్ ఎడ్యుకేటర్ కె.వి రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ పాఠశాలను ఉత్తమ పాఠశాలగా

# కేంద్ర ప్రభుత్వం ఎంపిక చేయడం ఎంతో గర్వకారణం

**మండల విద్యాశాఖ అధికారి ఏ. రాందాస్ నాయక్**



**తొవ్వ, నెల్లికుదురు, జూలై 29**

మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలను కేంద్ర ప్రభుత్వం జిల్లాలోనే ఉత్తమ పాఠశాలగా ఎంపిక చేయడం మండలానికే ఎంతో గర్వకారణమని మండల విద్యాశాఖ అధికారి ఏ రాందాస్ నాయక్ అన్నారు. మంగళవారం ఆదర్శ పాఠశాలలో అందుకు సంబంధించిన శిలాఫలకాన్ని స్థానిక ప్రిన్సిపాల్ ఉపేందర్ రావు తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూజాతీయ విద్యా విధానం (ఎన్ ఈ పి) 2020 అమలుకు ఐదేళ్లు పూర్తయిన సందర్భంగా దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న వేడుకలలో భాగంగా, మహబూబాబాద్ జిల్లాలోని నెల్లికుదురు ఆదర్శ పాఠశాల పాఠశాలను పీఎం శ్రీ పథకం కింద కేంద్ర ప్రభుత్వం ఉత్తమ పాఠశాలగా ఎంపిక చేసిందన్నారు.ఈ పురస్కారం పాఠశాలలో అమలవుతున్న నాణ్యతా ప్రమాణాలు, విద్యా విధానానికి అనుగుణంగా అభివృద్ధి చర్యలు, విద్యార్థుల సాధన, మరియు సాంకేతికత వినియోగం తదితర అంశాలను పరిగణనలోకి తీసుకొని ఇవ్వడం జరిగిందని తెలిపారుఈ ఘనతను పురస్కరించుకొని మహబూబాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి.రవీందర్ రెడ్డి పాఠశాలకు అభినందనలు తెలిపారన్నారు. పాఠశాల అభివృద్ధి, నిర్వహణలో ప్రధానోపాధ్యాయులు జి.ఉపేందర్ రావు నాయకత్వం, ఉపాధ్యాయ బృందం యొక్క సహకారం విశేషంగా ఉందన్నారు. అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయుల తో పాటు ఎం ఐ ఎస్ కోఆర్డినేటర్ మస్కాపురి సుధాకర్ తదితరులు ఉన్నారు.

# విద్యుత్ షాక్‌కు గురైన జేఎల్ఎంఅంబేద్కర్‌ను పరామర్శించిన డి ఈ విజయ్



**తొవ్వ, నెల్లికుదురు, జూలై 29**

మండల కేంద్రమైన నెల్లికుదురు గ్రామానికి చెందిన బూరుగుల అంబేద్కర్ విద్యుత్ శాఖలో జేఎల్ఎం గా విధులు నిర్వహిస్తున్న క్రమంలో జూన్ 14న విధి నిర్వహణలో భాగంగా విద్యుత్ షాక్ కు గురై తీవ్ర గాయాలు కాగా రాష్ట్ర రాజధాని హైదరాబాదులోని యశోద ఆసుపత్రిలో చికిత్స పొంది తిరిగి స్వగ్రామానికి చేరుకున్న విషయాన్ని తెలుసుకున్న మహబూబాబాద్ డివిజనల్ ఇంజనీర్ విజయ్ ఆయన స్వగృహానికి చేరుకొని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని అధైర్యపడవద్దని భరోసా కల్పించారు. తగినంత విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. పరామర్శించిన వారిలో జాతీయ మాల మహానాడు జాతీయ కార్యదర్శి ఆశోద భాస్కర్, నియోజకవర్గ ఇన్చార్జ్ కందుకూరి వెంకటాద్రి, తదితరులున్నారు.

# వావిలాల మాజీ ఎంపీటీసీ నల మాస బిక్షపతి గౌడ్ ని పరామర్శించిన పలువురు మాజీ ప్రజాప్రతినిధులు



**తొవ్వ, నెల్లికుదురు, జూలై 29**

మండలంలోని వావిలాల గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ సభ్యుడు నలమాస బిక్షపతి గౌడ్ మాతృమూర్తి నరసమ్మ ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందగా మంగళవారం మాజీ ప్రజా ప్రతినిధులు ఆయన స్వగృహానికి చేరుకొని మాతృమూర్తి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ మాజీ సర్పంచ్ భూక్యా నెహ్రూ నాయక్, మాజీ ఎంపీపీ గోగుల మల్లయ్య యాదవ్, కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర కోఆర్డినేటర్ పెరుమాండ్ల గుట్టయ్య గౌడ్, మాజీ సర్పంచ్ బొల్లేపల్లి శ్రీనివాస్ గౌడ్, ఎల్ హెచ్ పి ఎస్ మండల అధ్యక్షులు జాటోత్ వీరన్న నాయక్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు నల మాస శ్రీనివాస్ గౌడ్ (తొతాద్రి) సుందర్ నాయక్, నల మాస సోమయ్య గౌడ్, బొల్లెపల్లి సతీష్ గౌడ్ పలువురు ఉన్నారు.

# బయ్యారం మండల ఆదివాసీ జేఏసీ చైర్మన్‌గా వర్స ప్రకాష్,వైస్ చైర్మన్ గా అలేం కృష్ణ ఎన్నిక



**బయ్యారం,తోవ్వ,జులై 29.**

బయ్యారం మండలం కొత్తపేట గ్రామపంచాయతీ పరిధిలో జరిగిన ఆదివాసీ సంఘాలు, మాజీ ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేసి బయ్యారం మండలంలోని ఆదివాసి మాజీ సర్పంచులు, ఆదివాసి సంక్షేమ పరిషత్, తుడుందెబ్బ, ఆదివాసి ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసి దినోత్సవం నిర్వహించడం కోసం జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ వర్స ప్రకాష్ ను,వైస్ చైర్మన్ అలేం కృష్ణను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అనంతరం వారు మాట్లాడుతూ జేఏసీ చైర్మన్ వర్స ప్రకాష్ , కోఆర్డినేటర్ పోలేబోయిన వెంకటేశ్వర్లు, కన్వీనర్స్ సనప సోమేశ్,పులుసం మనమ్మ, రమేష్,ఇరుప రాజేష్,ఇరుప శ్రీధర్,బొల్లి మల్సూర్,అలెం హరీష్ బాబు,అలేం సాంబశివరావు,ఇర్ప రామారావు, కారం భాస్కర్,చాట్ల వెంకన్న,పరిశిక రాజు,చాట్ల సంపత్, బచ్చల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# దాట్లలో ఉచిత వైద్య శిబిరం




**తొవ్వ, దంతాలపల్లి, జులై. 29**

మండలం లోని దాట్ల గ్రామం లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి కవిత ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వర్షాకాలంలో ప్రజలు వారి పని ఒత్తిడిలో కొన్ని మెలకువలు పాటించాలని తాగే నీరు రాత్రిపూట వేడి చేసి ప్రొద్దున్నే వడగట్టి వాడుకోవడం, తాజా ఆహార పదార్థాలు తీసుకోవడం, మరియు వారంలో రెండు రోజులు మంగళవారం రోజు ,శుక్రవారం రోజు, వాడుకునే నీటి నిల్వ పాత్రలను శుభ్రం చేసి ఆరబెట్టుకోవడం, నివాస ప్రాంతాల్లో చుట్టుప్రక్కల నీరు నిలువ లేకుండా చూసుకోవడం ద్వారా మన ఆరోగ్యాన్ని మనము చిరు వ్యాధుల బారిన పడకుండా ఉండేటట్లు ప్రజలకు అవగాహన ఆరోగ్య విద్య కల్పించడంతోపాటు ప్రతి గ్రామములో ఆరోగ్య వైద్య శిబిరము నిర్వర్తించి ఉచితంగా చిరు వ్యాధులకు పరీక్షలు చేసి మందులు పంపిణీ చేస్తున్నామని చెప్పారు. అందులో భాగంగానే దాట్ల గ్రామంలో ఉచిత ఆరోగ్య వైద్య శిబిరములో 107 మందికి వైద్య పరీక్షలు నిర్వహించడంతోపాటు ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ భీమా నాయక్ ,గ్రామ కార్యదర్శి భూలక్ష్మి, MLHP చైతన్య ,సిస్టర్ కమల ,ఆశాలు మణెమ్మ, కవిత, కృపమ్మ తదితరులు పాల్గొనడం జరిగినది..

Published and printed by; MUKESH VEERANTI.TEL NO;T/TG/619.2024.Cell no ;9398236146.8328649322.gmail.Thovvanews@gmail.com Head office:THOVVA NEWS.#5-70/5/4. PLOT NO 36.SAI MAHADEV NAGAR.PARVATHAPUR.MEDIPALLI. FIZADHIGUDAMEDCHAL MALKAJGIRI..Pin.5000399398236146